PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 110 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 18 ఏప్రిల్ 2025

## కెటిఆర్‌కు మతి భ్రమించింది




## సొరంగం మార్గంలో కొనసాగుతున్న సహాయక చర్యలు






● వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
● ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
● సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

# జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

**హైదరాబాద్,17(పీసీడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు వివరాలు 2లో

# రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

☛ చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి
☛ పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం




**న్యూఢిల్లీ, 17(పీసీడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనా యి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాది స్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాస నాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు, వివరాలు 2లో

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

● 21,22 తేదీల్లో ఖరారైనట్లు వెల్లడి



**న్యూఢిల్లీ, 17(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు వివరాలు 2లో

# మోడీ పర్యటన.. ఏర్పాట్లలో ప్రభుత్వం

● మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని



**అమరావతి,ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు- చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.




# తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

## పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

**హైదరాబాద్,17(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక పక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు వివరాలు 2లో

# ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

☛ ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్దం ఉన్నారు
☛ సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
☛ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,17(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీ-ఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. వివరాలు 2లో



# గాంధీలది త్యాగాల కుటుంబం

☛ వారిపై ఛార్జిషీట్ దుర్మార్గం
☛ మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా వివరాలు 2లో

# ఎమ్మెల్యేలకు కేటాయించిన భూములు స్వాధీనం

☛ పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్ నిర్మిస్తాం
☛ ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమ్మెల్యే, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటుపరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు- చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు.

వివరాలు 2లో

# కంచె గచ్చిబౌలి భూములను కాపాడాం

☛ బిఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు
☛ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ



**హైదరాబాద్,ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు-పడ్డారన్నారు. ఫేక్ వీడియో లు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు వివరాలు 2లో

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్‌లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ-లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేలకు కేటాయించిన భూములు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ- హబ్‌ను ఏర్పాటు- చేస్తామన్నారు. సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీం రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ-జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## కంచె గచ్చిబౌలి భూములను కాపాడాం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ-ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు- పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## గాంధీలది త్యాగాల కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్ ఇడి కార్యాలయంముందు ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక చార్జిషీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని చేర్చడంపై కాంగ్రెస్ నేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చింది.

## జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ-రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కమిటీల ఏర్పాట్లు-,లక్షల సంఖ్యలో అభ్యర్థ నలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామా లకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తుల ను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షం గా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు- డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్‌జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణిం చకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు- ఆయన స్పష్టం చేశారు. కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటు-వంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు-వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరిం చింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణా త్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ-లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీం కోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు ఆధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ఎ కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.

## కెటిఆర్‌కు మతి భ్రమించింది

- అందుకే చిల్లర మాటలు మాట్లాతున్నాడు
- నోరు అదుపులో పెట్టుకోకుంటే శాస్తి తప్పదు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**హైదరాబాద్,ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజా ప్రభుత్వం పైన కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ బీర అయిలయ్య విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని, కేటీఆర్ వెకిలి చేష్టలతో మాట్లాడుతున్నాడని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..లేకుంటే నాలుక కోస్తామని, అవినీతి డబ్బుతో పెట్టిన పింకీ మీడియా తో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చేస్తున్నాడని మండిపడ్డారు. చిల్లర మల్లర రాజకీయాల్లో చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో తిరగనివ్వరని, పేదలకు సన్నబియ్యం ఇస్తు పేదోడి బువ్వ పెడుతుంటే ఓర్వలేక ప్రభుత్వాన్ని పడగొడతామని నీచాతి నీచంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం గురించి, ముఖ్యమంత్రి గురించి మరోసారి మాట్లాడితే గ్రామాల్లో ప్రజలు రాళ్లతో కొడతారు..జాగ్రత్త అని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చుతామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని, రియల్టర్లు, బ్రోకర్లు, భూ స్కాం లు చేసిన వారు చందాలు ఇస్తున్నరని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనమని చందాలు ఇస్తున్నారని మాట్లాడుతున్నాడని, మీ లాగా సంతలో పశువుల్లా మా ఎమ్మెల్యేలు అమ్ముడుపోరు.. ప్రజలు ఎన్నుకున్న నిఖార్సైన ఎమ్మెల్యేలు అని ఆయన వ్యాఖ్యానించారు. మా ఎమ్మెల్యేలు ఎవరూ అమ్ముడు పోవడానికి సిద్ధంగా లేరని, నీ నాయకత్వం నచ్చకనే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా పార్టీకి వచ్చారన్నారు. ధరణితో భూములను కొల్లగొట్టి ఆ డబ్బుతో ఎమ్మెల్యేలను కొనాలని కేటీఆర్ చూస్తున్నాడి ఆయన మండిపడ్డారు. కేటీఆర్..నీ అయ్య జేజమ్మ దిగివచ్చినా పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది...రాసి పెట్టుకో అని, అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెట్టారు.. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చిన సిగ్గు రాలేదన్నారు.




## సచివాలయ ముట్టడికి పార్ట్ టైమ్ అధ్యాపకుల యత్నం

**హైదరాబాద్,ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 21న సవరించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీల పార్ట్‌టైం అధ్యాపకులు సెక్రటేరియట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, పార్ట్-టైం లెక్చరర్లకు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం వారిని వానుల్లో ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీ-ల్లో 900 మంది పార్ట్-టైం అధ్యాపకులు ఉన్నారని, జీవో 21 ప్రకారం రెగ్యులర్ అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తే తమ ఉద్యోగాలు పోతాయన్నారు. దీంతో తమ కుటు-ంబాలు రోడ్డుపాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అధ్యాపక నియామకాల్లో పార్ట్-టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. జీవో 21కి వ్యతిరేకంగా పార్ట్ -టైమ్ అధ్యాపకులు గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## సొరంగం మార్గంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

- మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు



**అచ్చంపేట,ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** శ్రీశై లం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్టులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకీ పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు- తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు- చేసినట్లు-, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు-, సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు- పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి గొప్ప చట్టం

- హసన్ పర్తిలో ఈ నూతన చట్టంపై అవగాహన సదస్సులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు





**హనుమకొండ, ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గొప్పదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్స్లో భూభారతి చట్టం, రైతుల చుట్టం భూభారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి– నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. నూతన చట్టానికి సంబంధించిన ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చాలామంది నూతన భూభారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన చట్టం గురించి, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్ సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి ని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింద న్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో తొలిసారిగా హసన్ పర్తిలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు, ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాల న్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనేది తెలియజేసేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు ఇంతకు ముందు ధరణి లో ఎలాంటి హక్కులు ఉన్నాయి, ఇప్పుడు భూభారతి చట్టంలో ఎలాంటి రైట్స్ ఉన్నాయనేది అడిగారని, అడిగిన ప్రతి ఒక్కరికీ ఆర్డీవో, తహసీల్దార్ లు వివరించారని అన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను తెలియజేసేందుకు కరపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డీఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. సర్వేయర్లతోపాటు లైసెన్సుడ్ సర్వేయర్లను భూ సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకునేందుకు చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగళ్ల పల్లి తిరుపతి, కార్పొరేటర్ దివ్యరాణి, పిఎసిఎస్ ఛైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ ఛైర్మన్‌గా నల్లు సుధాకర్ రెడ్డి

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్



**కురవి, ఏప్రిల్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతను నూతన ఆవిష్కరణలను రైతులకు అందజేయడానికి ఆత్మ ద్వారా కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ అన్నారు. సిపిఐ గత రెండు దఫా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సహకరించినందున, సిపిఐ రాష్ట్ర పార్టీ అభ్యర్థన మేరకు అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డిని ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యజమాన్య సంస్థ) మరిపెడ డివిజన్ కమిటీకి చైర్మన్ గా నియమించినట్లు కురవిలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ప్రకటించి శాలువాతో సన్మానించారు. నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులకు ,జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి గౌరవాన్ని పెంపొందించే విధంగా, నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వానికి వన్నె తెచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించి రైతు సోదరులకు ఈ కమిటీ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో మాస్టర్ అరుణ్ కార్తీక్ బర్త్‌పుడి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఏప్రిల్ 17,(పిసిడబ్ల్యూ న్యూస్):** పద్దెనిమిది దేశాల నుండి 1046 మంది సంగీతకారులు కీబోర్డ్‌లో "సరలీ–స్వరాస్" ఆడటంతో పాటు ఆన్‌లైన్‌లో ఒక్క గంటలో అప్‌లోడ్ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో దమ్మా యిగూడకు చెందిన మాస్టర్ అరుణ్ కార్తీక్ బర్త్‌పుడి స్థానం సంపాదించారు. 14న హైదరాబాద్‌లో మణికొండలోని తన గురువు డి. వేణుగోపాల్ చేతుల మీదుగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సర్టిఫికేట్, బంగారు పతకాన్ని అందుకున్నారు. గత డిసెంబరు ఒకటిన హోలెల్ మ్యూజిక్ స్కూల్ నిర్వహించిన ఆన్‌లైన్ సంగీత పోటీలలో ఆయన పాల్గొన్నారు. అరుణ్ కార్తీక్ కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్నాడు.

# 68 గ్రాములు గంజాయి స్వాధీనం చేసిన ఎస్సై జి. వంశీకృష్ణ

**గంగాధర, ఏప్రిల్ 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలో ఈరోజు సాయంత్రం సమయంలో గట్టుభూత్కూర్ శివారు లో ఉన్న రైస్ మిల్లో పనిచేస్తున్న ముకేష్ అనే బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి గంజాయి కలిగి ఉన్నాడని సమాచారం తెలుసుకున్న గంగాధర ఎస్సై గారు నిందితుని అరెస్ట్ చేసి అతని దగ్గర నుండి 68 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు మరియు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి.వంశీ కృష్ణ తెలిపారు.



# రైతులు పండించే చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- నియోజకవర్గ అభివృద్ధే నా ఏకైక లక్ష్యం








**హనుమకొండ, ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులు పండించే చిట్ట చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గురువారం వేలేరు, ధర్మసాగర్ మండల కేంద్రాలలో పీ.ఏ.సీ.ఎస్ ధర్మసాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ. 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, రూ. 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. రోడ్డు మీద మొరిగే ప్రతీ కుక్కకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని తెలిపారు. మొరిగే కుక్కలు ఎప్పటికీ మొరుగుతూనే ఉంటాయని వాటి నోర్లు ముయించే సమయం దగ్గర్లోనే ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కో–ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండేటి రాజేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే!

- కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ చేస్తోంది



**హనుమకొండ, ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లను చార్జిషీట్‌లో పేర్కొనడాన్ని, రాజకీయ ప్రతికారంగానే భావిస్తున్నామని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట అశోక జంక్షన్లో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని, లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించి ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ.. దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే" అని అన్నారు. ఈ చర్య..ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు. మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని, బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏం.పి. కావ్యా, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, పులి రాజు, బంక సరళ, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బొమ్మతి విక్రం, అంబేద్కర్ రాజు, గుంటి స్వప్న, రహీమున్నిస్సా బేగం, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, పల్లె రాహుల్ రెడ్డి, అలువాల కార్తిక్, తోట పవన్, పల్లకొండ సతీష్, మహమ్మద్ ఖుర్షీద్, కొంటె సుకన్య, మాదిశెట్టి సతీష్, లహరి, గాండ్ల స్రవంతి, లహరి, బైరబోయిన రమేష్, నేహల్, ఇప్ప శ్రీకాంత్, ఎస్. కుమార్ యాదవ్, ఓరుగంటి పూర్ణ శ్రీదర్ యాదవ్, హరిసింగ్, తడక సుమన్, మధు,సంగీత్. దొంగల కుమారస్వామి, సిరిల్ లారెన్స్, ఝాన్సి పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరండి

**- మాజీ ఎంఎల్‌సి సత్యవతి రాథోడ్**



**బయ్యారం, ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ విలేకరుల సమవేశంలో మాట్లాడుతు మాజీ ఎం ఎల్ సి సత్యవతి రాథోడ్ తమ అభిమాన నాయకుడు కేసీఆర్ వస్తున్నాడని,పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపిన చరిత్ర కె.సి.ఆర్ దని, వరంగల్ సభలో పార్టీ శ్రేణులకు దిశ నిర్ధేశం చేయనున్నారని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అడ్రెస్ గల్లంతు కాబోతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి,అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా ఈ ప్రభుత్వ తీరు మారాలని,సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రశ్నించిన ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిలో కాంగ్రెస్ ఉందని , మహబూబాబాద్ జిల్లాలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు సమిష్టిగా ముందుకు వెళుతూ కార్యకర్తల్లో నూతన ఉత్సహాన్ని నింపుతు న్నారని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు తరలి వచ్చి ఈ నెల 27న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయలని ప్రజలకు మాజీ మంత్రి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు,శ్రీకాంత్, శోభన్,శ్రీను, రాజేష్,బావ్ సింగ్ తదితరులు ఉన్నారు.

# పంచాయతీ రాజ్,ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో సమీక్షా సమావేశం



**హనుమకొండ, ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ కనకదుర్గ కాలనిలో ఎమ్మెల్యే నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి పంచాయతీ రాజ్ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈజిఎస్, సీఆర్ఆర్, ఎంఆర్ఆర్, ఎస్సీపీ, ఎస్డీఎఫ్, ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా మంజూరు అయిన పనులన్నింటిని రానున్న రెండు నెలల కాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఈజీఎస్ ద్వారా మంజూరు అయిన సిసి రోడ్లు, డ్రైన్లను ఏప్రిల్ 30వరకు పూర్తి చేయాలని అన్నారు. సీఆర్ఆర్ ద్వారా మంజూరు అయిన 5రోడ్లను ఈ వర్కింగ్ సీజన్ లోనే పూర్తి చెయాలని తెలిపారు. ఎస్సీపీ నిధులను 5ప్యాకేజిలుగా విభజించి టెండర్లు పిలవాలని, మే 15వరకు పనులు ప్రారంభమై జూన్ 15వరకు పూర్తి కావాలని సూచించారు. ఎస్డీఎఫ్, ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరు అయిన పనులను వీలైనంత తొందరలో పూర్తి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో ఏ నిధుల ద్వారా ఎన్ని పనులు మంజూరు అయ్యాయి...?, వాటి విలువ ఎంత...? అందులో ఎన్ని పనులు పూర్తి అయ్యాయి.....? ఇంకా పూర్తి కావాల్సినవి ఎన్ని.....? పూర్తి కాకపోవడానికి గల కారణాలు ఏంటి....? అనే వివరాలను పూర్తి స్థాయి నివేదిక అందజేయాలనీ అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనుల్లో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఎస్సీ, ఈఈ లు, డీఈలు, ఏఈలు ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఈఈ, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ కార్యక్రమం



**మంథని:ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని పట్టణంలో శనివారం రోజున ఎంసిపిఎఫ్ కమిటీ నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో క్రైస్తవ పాస్టర్లు,క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమం మంథని బ్రిడ్జి ఇండియన్ ఆయిల్ బంక్ నుండి ప్రారంభమై,అంబేద్కర్ చౌక్ మీదుగా బస్ డిపో వరకు కొనసాగుతుందని ఎంసిపిఎఫ్ ప్రెసిడెంట్ ఐతు డేవిడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు..

## కరీంనగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని

# సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్,ఏప్రిల్17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ స్టేట్ జాయింట్ కన్వీనర్ భూక్య రజనీష్, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఎన్నికల వివరాలను తెలుసుకుని అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజును మంత్రి పొన్నం ప్రత్యేకంగా అభినందించారు. న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని మరియు కరీంనగర్ బార్ అసోసియేషన్ అభివృద్ధికి, ఎల్లవేళలా తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా కన్వీనర్లు కొత్తకొండ శంకర్, ఎం ఏ నవాజ్, లింగంపల్లి శ్రీకాంత్, జాయింట్ కన్వీనర్లు బొడ్డు రాజు, ఐతు సృజన్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చెంద రమేష్, జాయింట్ సెక్రెటరీ సిరికొండ శ్రీధర్ రావు, సీనియర్ ఈసీ మెంబర్ గుంటి మధు, జూనియర్ ఈసీ మెంబర్ ఏనుగుల సంతోష్ పాల్గొన్నారు.

# 19న చలో దారుస్సలాంను విజయవంతం చేయండి..

- వక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేక బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి...
- ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 19న హైదరాబాద్ మహానగరంలో ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం దారుసలాం గ్రౌండ్ లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన భారీ బహిరంగ సభకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని యావత్తు ఎంఐఎం పార్టీ నాయకులు శ్రేణులు పార్టీల కతీతంగా ముస్లింలందరూ ఏకమై, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి తమ నిరసనను తెలిపేందుకు లక్షలాదిగా హాజరై విజయవంతం చేయాలని, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ భారీ బహిరంగ సభకు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు జాతీయ అధ్యక్షుడు మౌలాన ఖాలీద్ సైఫుల్లా రహ్మానీ అధ్యక్షత వహిస్తారన్నారు. ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ఎంఐఎం పార్టీ శ్రేణులు, నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం సంఘాల ప్రతినిధులు, ఉలేమా, హుఫ్ఫాజ్, మస్జిద్ ఇమాం, మౌజన్లు, రాబోయే ముస్లిం పిల్లల భవిష్యత్ కోసం శాంతియుత నిరసన తెలిపేందుకు, లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. దాదాపు 500 వాహనాలలో 3000 మందిని కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ 6 గ్యారంటీలను పాతరేసింది...

# 420 హామీలను అటకెక్కించింది....

- కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన అప్టర్ ఫ్లాప్...
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు...



**తిమ్మాపూర్,ఏప్రిల్17(పీసీడబ్ల్యూన్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల ను మరిచిపోయిందని, నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న మాటలను,420 హామీలను అటకెక్కిచ్చిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. బిజెపి మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో గురువారం రోజున తిమ్మాపూర్ మండలం మక్తపల్లి లో సంఘటన సంరచన అభియాన్ (సంస్థాగత నిర్మాణం) ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూమండలంలో పార్టీ ని మరింత బలోపేతం చేయాలనీ,ఆ దిశగా పోలింగ్ బూత్ మొదలుకొని మండల కమిటీ వరకు పూర్తిస్థాయిలో పార్టీ నిర్మాణం జరగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలెప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ గాలికి వదిలేసి, నిత్యం పనికిమాలిన రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. పింఛన్లు పెంచుతామని మహిళలు, వృద్ధులను, వికలాంగులను మోసం చేసిందన్నారు.కళ్యాణ లక్ష్మి కింద అందిస్తామన్న తులం బంగారం విషయాన్ని మరిచిపోయిందన్నారు. నిరుద్యోగ భృతి ఊసేత్తడం లేదని కాంగ్రెస్ సర్కార్ చెప్పేదొకటి చేసేది ఒకటని, అధికారంలోకి రావడానికి కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి, నేడు ఆ విషయాలను మరిచిపోయిందన్నారు. కాంగ్రెస్ ను ఎవరు విశ్వసించడం లేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలు నీటి మూటలాంటివని, అబద్దాలు, మోసపూరిత మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా కామెంట్ చేశారు.బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్,బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షులు గడ్డం అరుణ్, మండల నాయకులు కార్యకర్తలు,పోలింగ్ బూత్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రేవంత్ రెడ్డిది ఫెయిల్యూర్ గవర్నమెంట్.!

- అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అడ్డగోలు హామీలిచ్చి ప్రజల్ని మోసం చేసింది..
- బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కరీంనగర్ దూబాల శ్రీనివాస్...





**గన్నేరువరం,ఏప్రిల్17(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను నట్టేట మోసం చేసిందని,కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ది ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఘాటుగా విమర్శించారు. గురువారం రోజున గన్నేరువరం మండలం బిజెపి శాఖ అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నాయకుల, కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గన్నేరువరం మండలంలో బిజెపి ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని, ఆ దిశలో మండల, గ్రామ, పోలింగ్ బూత్ స్థాయి నియామకాల ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల దృష్టిఉంచుకొని పార్టీని మరింత పటిష్టం చేయాలని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ ఆరుగ్యారంటీలు,420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైనందున, ప్రభుత్వ తీరును ఎండగట్టడానికి పోరాటాలు చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కార్యక్రమాలు రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. 16 నెలల కాలంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వచ్చిందని, అందుకే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ సిట్టింగ్ సీటునే కోల్పోయిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల్లో ముఖం చెల్లలేక టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయడానికిభయపడిందన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పోటీకి జంకుతుందని, అక్కడ ఎంఐఎం లాంటి పార్టీకి మద్దతిస్తుందన్నారు., ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన ఆదరణ కరువైందని, కాంగ్రెస్ ను ప్రజలు ఆదరించే పరిస్థితి ఎప్పుడో పోయిందని తెలిపారు. ప్రజల దృష్టిని మళ్ళించడానికి,వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ సర్కార్ రోజుకో రాజకీయ డ్రామా చేస్తూ కాలం వెళ్లదీయడానికి నానా తంటాలు పడుతుందని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు.బిజెపి సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, విలాసాగరం రామచంద్రం, బద్దం అనంతరెడ్డి ,చంద్రయ్య ,బలరాం రెడ్డి, అటికం రామచంద్రం, బండి తిరుపతి ,గట్టు కిషన్, బుర్ర సత్తయ్య, బోయిన మల్లయ్య, లక్ష్మం పతి కుర్ర హరీష్, నందికొండ సురేందర్ రెడ్డి,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సాయి గణేష్ ,గౌతమ్,వేణు ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అబాకాస్ స్టేట్ లెవల్‌కు సెలక్షన్ అయిన వివేకానంద విద్యార్థులు



**గంగాధర, ఏప్రిల్ 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర వివేకానంద విద్యాలయంలో విద్యనభ్యసిస్తూ అబాకస్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులు లెవల్ 1 : జి. అష్మిత, ఈ. శ్రీవేద, ఎం. లాస్య, ఏ మనస్విని, కె.నిహారికలెవల్ 2: ఓ. ధరణేశ్వర్ఇట్టి విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతు సహజంగా పిల్లలు గణితమంటే భయపడతారు.దీన్ని పోగొడితే వారికి చదువంటే ఆసక్తి పెరుగుతుంది అబాకాస్ ద్వారా పిల్లలు చేతి వేళ్ళతో లెక్కలను కాలిక్యులేటర్ కంటే వేగంగా జమ,తీసివేతలు చేస్తున్నారు అని అన్నారు అబాకాస్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థుల ను పాఠశాల కరస్పాండెంట్ పి లక్ష్మారెడ్డి ,డైరెక్టర్ జి అనంతరెడ్డి ,ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు,ఉష మేడం,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు...

**కరీంనగర్,ఏప్రిల్17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీ అయిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, ఎసిబి జడ్జి కుమార్ వివేక్, ఫ్యామిలీ కోర్టు జడ్జి లక్ష్మి కుమారి లను ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో కార్యవర్గం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం లో ముగ్గురు న్యాయమూర్తులను మెమొంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెలుతున్న జిల్లా జడ్జి ప్రతిమ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు ఎంతో గుర్తింపు ఉందని, ఇక్కడ వృత్తిపరంగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, తనకు సహకరించిన విధంగానే ఇతర న్యాయమూర్తులకు కూడా కేసుల పరిష్కారాలలో పూర్తి సహకారాన్ని అందించాలని ఆమె న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, సీనియర్ న్యాయవాదులు డీ మల్లయ్య, పి సజన్ కుమార్, కే సంజీవరెడ్డి, కొరివి వేణుగోపాల్, బాస సత్యనారాయణ,కుసుంబ కృష్ణ రావు సిహెచ్ రమేశ్ లు బదిలీ అయిన న్యాయమూర్తులు అందించిన సేవల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంకటేష్ నీరజ, శ్రీలేఖ,వాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్, మెజిస్ట్రేట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు ఆరెల్లి రాములు,కుమార్, గౌరు రాజిరెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు చందా రమేష్ సంయుక్త కార్యదర్శి సిరికొండ శ్రీధర్,కోశాధికారి ముద్దసాని సంపత్,మ హిళా ప్రతినిధి రజిని ఇతర కార్యవర్గ సభ్యులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# సేవలు గుర్తు చేయడంతో కంటతడి పెట్టిన ఎమ్మెల్యే నాగరాజు

- నా భర్త ప్రాణాలు కాపాడిన మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కృతజ్ఞత తెలియజేసిన రేణిగుంట్ల రమ




**హనుమకొండ, ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్థానికంగా మహిళ రేణిగుంట్ల రమ అయ్యా మీరు ముఖ్యమంత్రి సహాయ నిధి ఇచ్చిన రూ.5 లక్షల రూపాయల వల్ల నా భర్త రమేష్ బ్రతికాడు అయ్యా.. మీ సేవలు, మీ మానవత్వం మర్చిపోలేమయ్య అని కంటతడి పెట్టుకుంటూ చెప్పడంతో ఆ మాట విన్న ఎమ్మెల్యే నాగరాజు సైతం కన్నీరు మున్నీరు అయ్యారు. నా భర్త కు ఎల్ఓసి రూ. 5లక్షల తో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. అనారోగ్యాలకు గురైన వారు ప్రైవేటు ఆసుపత్రులుగా కాకుండా నా దగ్గరికి వస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిమ్స్ ఆస్పత్రికి ఎల్ఓసి మంజూరు చేయిస్తాననీ పేదల అందరూ డబ్బులు వృధా చేసుకోకుండా ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీకి గురికాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నీ సద్వినియోగం పరుచుకోవాలన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ఇందిరమ్మ రాజ్యంలో మహిళా అభ్యున్నతికి పెద్దపీట
- మహిళా ఆర్థిక అభివృద్ధికి ఈ పథకం గొప్ప అవకాశం..
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్





**హనుమకొండ, ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):**ప్రభుత్వ అందిస్తున్న పథకాల ద్వారా మహిళలు స్వ శక్తి తో ఆర్థిక స్వాలంబన సాధించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎనుమాముల పరిధి లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో స్వరాజ్యం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యా శారద దేవి తో కలిసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తొలుత క్యాంటీన్ నిర్వాహకులు ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాగరాజుని పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు క్యాంటీన్ నిర్వాహకులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి మంచిగా పని చేసుకుని ఆర్థిక అభివృద్ధిలో ముందుకు సాగాలని పలు సూచనలు సలహాలు చేశారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. మహిళలను పారిశ్రామికవేత్తలను చేసి ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళలు ఉపాధి పొంది,ఆదాయాన్ని పెంచుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని తెలిపారు. మహిళమణులు ఈ క్యాంటీన్ బాగా నడుపుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందడానికి స్వశక్తి మహిళలకు మహిళా శక్తి క్యాంటీన్లను ఉపయోగ పడతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం 2025–26వార్షిక బడ్జెట్‌లో మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్, కార్పొరేటరర్లు తూర్పాటి సులోచన – సారయ్య, జున్ను శీభరాణి – అనిల్, 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మెప్మా పి.డి రేణుక, సీఈవో శ్రీలత, టిఎంసి రమేష్, ఆర్పీలు సుకన్య, శ్రీలత, అధికారులు క్యాంటీన్ నిర్వాహక మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాకతీయ యూనివర్శిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి ఘన స్వాగతం పలికిన విద్యార్థులు
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు





**హనుమకొండ, ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కాకతీయ యూనివర్సిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ... ఓరుగల్లు కు మణిహారంగా పేరుపొందిన కాకతీయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచాలే విద్యార్థులు చదువుల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను, ఉపాధ్యాయుల ఆంక్షాంక్షలను నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తును చేరుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశించిన పే బ్యాక్ టు సొసైటీ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. యూనివర్సిటీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సోదరుల సంక్షేమమే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ

చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట,ఏప్రిల్17(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పాత వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం గురువారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సోదరుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 15 నెలల పాలనలో రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని చెప్పక తప్పదు అన్నారు సన్నపు వడ్లు ఒక క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఎరువులు విత్తనాలు ఇచ్చిందన్నారు మార్కెట్ కు వడ్లను తీసుకువచ్చే రైతు సోదరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎండ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం బార్ధన్ సంచులు టెంట్లు తాటిపత్రిలు మంచినీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు మార్కెట్ కు తీసుకువచ్చే వడ్లు 41 కిలో కన్నా ఎక్కువ తీసుకుంటే రైతులచ్చి తమ ఫిర్యాదు చేస్తే సహకార సంఘాల సెంటర్స్ మరియు ఐకెపి సెంటర్స్ వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు రైతు సోదరులు మార్కెట్ తీసుకువచ్చే సరుకును మంచిగా ఆరబెట్టి తీసుకువచ్చి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని రైతులు దళారులను నమ్మి ప్రైవేటుకు వ్యాపారస్తులకు నమ్మి మోసపోవద్దన్నారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ మల్లేశం గ్రేట్ టు సెక్రెటరీ రాజు జమ్మికుంట మండల రెవిన్యూ ఆర్ ఐ గడ్డం శంకర్ జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం సీఈవో రవీందర్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి జమ్మికుంట మండల అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎగ్గెటి సదానందం మహమ్మద్ రషీద్ పాషా, కందాల తిరుపతి, దిడ్డి శ్యాం కుమార్, నల్లగోని సతీష్ గౌడ్ శ్రీపాల్ రెడ్డి మాదాసి సునీల్ ఎన్ రాజేశ్వర్ రావు టి శ్రీనివాస్ ఎం సురేష్ గడ్డం దీక్షిత్ ఎం శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు కనపర్తి లింగారావు అంబాల రాజు బండారి ప్రశాంత్ మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము తదితరులు పాల్గొన్నారు.





# భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం: డిఆర్‌డిఓ శ్రీనివాస్ రావు

**టేక్మాల్, ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత అని డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు. కెవికె సైంటిస్ట్ ఉదయ్ కుమార్. డిడి సతీష్ లు అన్నారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకం ప్రధానమంత్రి. కృషి సించాయి. యోజన అమలులో భాగంగా కుసంగి గ్రామంలో మహిళా సంఘాలు. రైతుల ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ నీటి సంరక్షణ పెంచడం. పరిగెడుతున్న నీటిని ఆపడం. ఇంకుడు గుంతలు. ఊట కుంటలు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. భూగర్భ జలాలతో వ్యవసాయం చేయుట. ఆధునిక జీవనశైలి అడవులు నరికివేత మొదలైన కారణాలతో పర్యావరణ సమతుల్యత లోపించి వాతావరణలో మార్పులు చెంది సకాలంలో వర్షాలు పడటం లేదని గ్రామ ప్రజలకు వివరించారు. ప్రకృతి నిదర్శనంగా మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విటల్. వాటర్షెడ్ పిఓ శశిరేఖ. వాటర్ షెడ్ టీమ్ రాజశేఖర్ టి ఏ రాజశేఖర్. ఏపీఎంఐకెపి శకుంతల. ఏపీఓ పౌలు. శ్రీనివాస్ రెడ్డి. మాజీ కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్. యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్. దుర్గయ్య . రామయ్య.ఇందిరా.మహిళా సంఘాల సభ్యులు. రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలలో ఆటపాటలతో విద్యాబోధన..

- ఆరేండ్ల లోపు పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన విద్య బోధిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో ఆరేండ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఐసిడిఎస్, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీలలో ప్రాథమిక విద్యకు ఉపయోగించే బోధన ఉపకరణాలను ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అంగన్వాడీలలో ప్రతి నెలా ఏ సిలబస్ బోధించాలో నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటుందని అన్నారు. చిన్నారుల మానసిక పరిపక్వత కోసం ప్రత్యేకంగా సిలబస్ తయారు చేశామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు నూతన సిలబస్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, ఆటపాటలతో కూడిన అంగన్వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ చేర్పించాలని కోరారు. ఈ ప్రదర్శనశాలలో అంగన్వాడీలలో బోధించే పరికరాలు, నెలవారీగా సిలబస్ వివరాలు, కిచెన్ గార్డెన్ ఆకట్టుకున్నాయి, అనంతరం ఈ ఏడాది పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడిపిఓ శ్రీమతి, ప్రాంగణం మేనేజర్ సుధారాణి, డిసిపిఓ పర్వీన్ పాల్గొన్నారు.ద

# రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేద్దాం..

- అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు...: వాడ వాడలా గళమెత్తి కదులుద్దాం: మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణన్న

**జయశంకర్ జిల్లా,ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం గ్రామంలోని అన్ని వాడల నుండి గళమెత్తి కదులుద్దాం తెలంగాణ పార్టీ మన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని కార్యకర్తల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. గ్రామ గ్రామాన కార్యకర్తలను కలుస్తూ పంగిడిపల్లి, పెద్దంపల్లి, ఆశిరెడ్డి పల్లి,టేకుమట్ల,రామకృష్ణపూర్ (టి),అంకుషాపూర్, సోమనపల్లి,సుబ్బక్కపల్లి గ్రామాలల్లో పర్యటిస్తూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మొన్న కురిసిన అకాల వర్షాలకు సోమనపల్లి గ్రామంలో దెబ్బతిన్న మొక్క జొన్న పంటను పరిశీలించారు.



# ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్





**పరకాల, ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):**

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి (5) ఐదుగురిని అరెస్ట్ చేసిన ఘటన పరకాల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. గురువారం సీఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పరకాల పట్టణంలోని గంగా వైన్స్ వెనకాల కొంత మంది పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో పరకాల పోలీసులు పేకాట ప్రాంతానికి వెళ్లి ఐదుగురిని పట్టుకోగా.., మిగతావారు భయంతో పారిపోయారు. వారు ఉన్న ప్రదేశంలో చూడగా పేక ముక్కలు, డబ్బులు, సెల్ ఫోన్లు, బైకులు ఉన్నాయి. వెంటనే ఇద్దరు పంచు లను పిలిచి వారి సమక్షంలో పూర్తి వివరాలు తెలుసుకొని విచారించగా..,వారి పేర్లు 1) కొమ్ముల పున్నం, 2) కుదాని బజన్ సింగ్, 3) మోరే కుమారస్వామి, 4) ఒరుగంటి రజనీకాంత్, 5) వేల్పుల, రాంచందర్, పారిపోయిన ముగ్గురి వివరాలు అడగగా 1) మడికొండ ప్రవీణ్,2) దూరని సురేందర్, 3) ఎండి అలీ అని తెలిపారని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమంగా మూడుముక్కల పేకాట ఆడు తున్నామని, తెలిపి మేము ఆటకు ఉపయో గించిన డబ్బులు, బైకులు, సెల్ఫోన్లు ఇవేన ని చూపించగా.., పంచుల సమక్షంలో డబ్బులను లెక్కించగా అవి మొత్తం మొత్తం రూ. 24,350. వీటిని పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి స్వాధీన పరుచు కుని, వారిని అదుపులోకి తీసుకొని పిఎస్ కు తీసుకువచ్చి అక్రమంగా మూడుముక్కల పేకాట ఆడుతున్న పై ఆరుగురు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరిగిందని సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధితో సిఐ క్రాంతి కుమార్



పరకాల పట్టణంలోని శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని, పక్క సమాచారం మేరకు పేకాట ప్రాంతంలో పేకాటరాయుళ్లను ఐదుగురిని అరెస్టు చేసినట్లు, మిగతా ముగ్గురు పారిపోయారని, వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని సీఐ క్రాంతి కుమార్ తెలిపారు. పరకాల పట్టణం అంతా సీసీ కెమెరాల నిఘాల ఉందని, యువత ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, చట్టం ముందు నిలబెట్టి, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, కావున యువత ముఖ్యంగా గుట్కా, అంబర్, పేకాట, బెట్టింగ్, డ్రగ్స్, క్రికెట్ బెట్టింగ్ బారిన పడరాదని, అనవసరంగా బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఇలాంటి చర్యలను ఎవరు ప్రోత్సహించిన, అక్రమంగా విక్రయించిన అట్టి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కాంతి కుమార్ పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధులతో అన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

**● రెవెన్యూ అధికారులు భూభారతి చట్టం ద్వారా నిరుపేద రైతులకు సమస్యలు పరిష్కరించాలి ● భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలి ● ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**

**కురవి, ఏప్రిల్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం కానున్న ట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు కృష్ణవేణి,గణేష్ సంబంధిత అధికారులతో కలిసి మరిపెడ, కురవి మండలాల రైతు వేదికలలో సదస్సులను రాష్ట్ర గీతం పాడి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని, చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు.రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.గతంలో ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు.ధరణి ద్వారా తప్పుడు ఏ.జి..పి.లతో దొంగ రిజిస్ట్రేషన్ లు జరిగిన ఉదంతాలు తెలిపారు.ధరణి లో ఉన్న లోపాలు సవరించి భూ సమస్యల



పరిష్కారం కు ప్రభుత్వం భూ భారతి అర్.ఓ.అర్ చట్టం తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి రోజూ గ్రామాల్లో ప్రజల నుండి వచ్చే సమస్యల్లో 90 శాతం భూ సమస్యలు అని తెలిపారు.పేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.భూ భారతి చట్టం ను ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారుభూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు . అందరి అభిప్రాయాలు సేకరించి, చర్చించిన పిదప ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులలో ఎక్కువగా భూ సమస్యలతో వస్తున్నట్లు తెలిపారు. ధరణిలో తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని,సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించవలసి వచ్చేదని అన్నారు.సర్వే నెంబర్ లు మిస్ అవడం,తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని,ఇనాం భూములకు ఓ.అర్.సి.,38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన పుడు ధరణి లో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు లాగానే ప్రతి భూమికి భూదార్ కార్డ్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.తహశీల్దార్ దగ్గర పరిష్కారం కాకుంటే అర్.డి. ఓ కు,అర్.డి. ఓ దగ్గర కాకుంటే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు రెండవ అప్పీల్ వెళ్ళ వచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్,మ్యూటేశన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూభూ సమస్యల పరిష్కారానికి చాలా మంచి వేదిక భూభారతి అని,భూ భారతి చట్టం లో భూమి రికార్డ్ లో లేకున్నా ,తప్పులు ఉన్నా,సెక్షన్ 4,సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు.గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు. 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్ లను నియమించి మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి రాబోవు రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ పొందుపరచడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ చట్టంలో లేని విధంగా భూ భారతి చట్టంలో నియమాలు ఉన్నవని ఆయన తెలిపారు. రైతులకు ఈ చట్టం ద్వారా మేలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా భూ భారతి చట్టం ను ప్రదర్శించి అవగాహన కలిగించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహమూర్తి, తహసిల్దార్లు సైదులు, సునీల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య





**హనుమకొండ, ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఎనమాముల మార్కెట్ లో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ.. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పర్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ..మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయని అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు. ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0 వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ నీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, మార్కెటింగ్ జె.డి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రజోత్సవ సభను విజయవంతం చేయాలి

**రాయికల్ ఏప్రిల్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాయికల్ మండల కొత్తపేట మరియు ఒడ్డెలింగాపూర్ శివాజీనగర్ గ్రామాల బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికీ ముఖ్య అతిధిలుగా పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ మరియు మండల , పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి పాల్గొని ఈ నెల 27 న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మందుల శ్రీను వాస్, ఒడ్డెరకాలనీ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం నర్సయ్య, మాజీ ఏ ఎం సి డైకర్టర్ మాద రమేష్, నాయకులు చింతలపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్ఫోద్దిన్, మహేష్, సురేష్ , నడ్పి నర్సయ్య, శంకర్, వెంకటేష్ మరియు ఆయా గ్రామాల బి.ఆర్.యస్ పార్టీ నాయకులు ',కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్‌గా చిన్నలింబాద్రి గౌడ్



**రాయికల్ ఏప్రిల్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ గా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక,సామాజిక సేవకులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్ ను బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ బుధవారం నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నలింబాద్రిగౌడ్ మాట్లాడుతూ..... నాపై నమ్మకం ఉంచి నాకు జగిత్యాల జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ కు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక విప్లవం మొదలైందని,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపే దిశగా భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తానని తెలిపారు. రాజ్యాధికార సాధననే బీసీలకు అంతిమ లక్ష్యం కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ పెండెం గంగాధర్,భోగ గంగాధర్,మైనం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



**రాయికల్ ఏప్రిల్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఉప్పుమడుగు ఫ్యాక్స్ చైర్మన్ దీటి రాజరెడ్డి వైస్ చైర్మన్ దుంపల స్వామి రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో ఉప్పుమడుగు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారి మనోజ్, కార్యనిర్వాహణాధికారి తిరుపతి,రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఫ్యాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**జైపూర్: ఏప్రిల్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మంచిర్యాల్ జిల్లా జైపూర్ మండల లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జైపూర్ ఆధ్వర్యంలో పౌనూర్, శివారం,గోపాల్ పూర్, వేలాల, కుందారం, నర్సింగాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి,చల్ల సత్యనారాయణ రెడ్డి, ఫయాజ్, జాడి సారయ్య, తుమ్మల దేవేందర్ రెడ్డి, బక్క రెడ్డి, సీతరెడ్డి, చల్లా విశ్వంభ రెడ్డి, ఆవిడపు గణేష్, పాపిరెడ్డి, మంతెన లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.



## వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి



**రామడుగు,ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం కిష్టాపూర్ పందికుంటపల్లె షా నగర్ కోరుటపల్లి శ్రీరాములపల్లి రామచంద్రపురం గోపాల్రావుపేట గుండి చిప్పకుర్తి రామచంద్రపూర్ దత్తోజిపేట లక్ష్మీపూర్ గ్రామాలలో ఐకెపి సింగల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యాలు కొనుగోల కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ముదిరాజ్ ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న బీసీ సెల్ అధ్యక్షుడుపులి ఆంజనేయులు గౌడ్ జిల్లాకాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ మార్కెట్ కమిటీడైరెక్టర్స్ రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నవారు.

## ఘనంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**రామడుగు, ఏప్రిల్ 17 (పీసీడబ్ల్యూన్యూస్):** రామడుగు మండలం గుండి గ్రామంలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామండల విద్యాధికారి అంబాటి వేణు కుమార్ హాజరై మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల హెచ్ఎం తిరుపతయ్య మాజీ ఎంపిటిసి గుండి ప్రవీణ్ మాజీ ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్ విద్యా కమిటీ చైర్మన్ చిలువేరి స్వప్నఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మ్యాకాల నాగరాజు మడ్డి మనోజ్ ఉత్కం శ్రీనివాస్ మచ్చ పవన్ కళ్యాణ్ మంద రాజశేఖర్ కత్తి సాయి ఉపాధ్యాయులువిద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు

**గీసుకొండ,17(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలానికి చెందిన నాగన బోయిన వినోద ఓదెలు యాదవ్ కుమారుడు మహేష్ వివాహం కావ్యతో అంగరంగ వైభవంగా జరిగింది. చంద్రయ్య పల్లెలో నిర్వహించిన రిసెప్షన్‌కు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించడానికి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, అధికార ప్రతినిధి చాట కొమురరెడ్డి, గీసుకొండ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఉగ్గే సాంబయ్య, మాజీ సర్పంచ్ రవీందర్, మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్రప్రసాద్ హాజరయ్యారు. అలాగే మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కూసం రమేష్, దాసి గోదసి, గ్రామ అధ్యక్షులు నాగారం రవీందర్,నాగారంశివలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## "పోషణ పక్షం" చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం...

**తాండూర్:ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల : మాదారం: ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింతలు తప్పకుండా అంగన్వాడి అందించే పోషకాహారాన్ని తినాలి అని తాండూరు మండల తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, తెలియజేశారు. అంగన్వాడీ సెంటర్ 3 లో "పోషణ పక్షం"కి సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించరూ. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తగు సూచనలు తెలియజేశారు. అంగన్వాడీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తినాలని తెలియజేశారు. మన దేశంలో పోషకాహార లోపం వల్ల రక్తహీనతతో అదే విధంగా అధికంగా శిశు మరణాల రేటు జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల ఎంపీడీవో శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాదారం ఎస్సై సౌజన్య, పేరం శ్రీనివాస్, కాపర్తి సుభాష్, సూరం దామోదర్ రెడ్డి, సింగరేణి అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్, రమాదేవి అంగన్వాడీ టీచర్లు, కృష్ణ పెల్లి మీనా అనసూయ యాదలక్ష్మి ధనలక్ష్మి విజయలక్ష్మి తిరుమలేశ్వరి లక్ష్మి నాగమణి, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, స్థానికప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు













### • అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవయ్య ఆధ్వర్యంలో.. కాజీపేటలో ఘనంగా వేడుకలు

**హనుమకొండ, ఏప్రిల్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లు దళిత జాతికి రెండు కళ్ళు లాంటి వారని, ఒకరు రాజ్యాంగాన్ని రచించిన రైటర్ అయితే.., మరొకరు రాజ్యాంగాన్ని అమలు చేయుటలో ఫైటర్ గా పోరాడిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిన్న పెల్లి కొమురయ్య అన్నారు. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ లు అన్నారు. గురువారం అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కాజీపేట చౌరస్తాలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాజీపేట నుండి డిజిల్ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేసి రిటైర్డ్ అయిన 50 మంది ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ దళిత జాతికి రత్నా లాంటివారని, ఈ భూ ధరిత్రి ఉన్నంతకాలం వారి చరిత్ర, సేవలు కలకాలం నిలిచి ఉంటాయని అన్నారు. వారు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే.. ఈనాడు మనమందరం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని, బడుగు బలహీన వర్గాల పట్ల, దళితుల పట్ల వారికి ఉన్న అంకిత భావం మరి ఎవరికి లేదన్నారు. వారి ఆశయ సాధన కోసం, వారి అడుగుజాడల్లో నడిచి, బావి తరాలకు స్ఫూర్తిగా నిలబడదామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం సభ్యులు మేకల మల్లికార్జున్, మేకల హరికృష్ణ, కొండ్ర తిరుపతి, నదునూరి ప్రసాద్ ,గాదే సామేలు, గాజుల విజయ్ ,రాజారపు క్రాంతి కుమార్ ,బట్టు సమోధర్, పొలిమేర గోపి, బట్టు శ్యామ్, నందిపాక శంకర్, నాథరి శ్రీనివాస్, కందుకూరి రాజు, నాతరి రాజన్న, నద్దునూరి నాగేష్ ,నదునూరి రాజా లక్ష్మణ్ ,నదునూరి దుర్గాప్రసాద్, తాళ్లపల్లి థామస్,రేణిగుంట్ల రాజకుమార్ , మునిగాళ్ళ దాస్‌లు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాధరణ చూసి బీజేపీకి భయం మొదలైంది!

- రాజకీయ కక్షతోనే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతల పేర్లు నమోదు
- వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య
- ఈడీ చార్జిషీట్‌లో సోనియా, రాహుల్ గాంధీ గార్ల పేర్లు చేర్చడంపై ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన



**హనుమకొండ, ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాధరణ చూసి బీజేపీకి భయం మొదలైందని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. అందుకే ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ను ఉపయోగించుకుని తప్పుడు కేసులు పెడుతోందని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో దాఖలు చేసిన చార్జిషీట్లో సోనియా, రాహుల్ గాంధీల పేర్లను చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మీడియాతో మాట్లాడుతూ... తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని వరంగల్ ఎంపి డా.కడియం కావ్య ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేక రాజకీయ కక్షతోనే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదని, కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారన్నారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తెలంగాణ కోసం తెగించిన కొట్లాడినోళ్లం

### • మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ, ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్రం ఏర్పాట అయ్యేదాకా కొట్లాడిన వాళ్ళమని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో 5వ డివిజన్ దాసరి వాడలో బుధవారం రాత్రి రోజున కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు బొల్లిపెల్లి పున్నంచందర్ ఆధ్వర్యంలో మహాసభ గురించి ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ, పోరాడిన వారు గులాబీ సైనికులని అన్నారు. తెలంగాణ కోసం పదవీ త్యాగాలు, కేసులు, పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నామని తెలిపారు. అనేక నిర్బంధాలను సైతం ఎదుర్కొన్నామని వివరించారు. 14 ఏండ్ల పాటు తెలంగాణ కోసం ఉద్యమించి స్వరాష్ట్రాన్ని సాధించడం జరిగిందని అన్నారు. సాధించిన తెలంగాణను 10 ఏండ్ల బీఆర్ఎస్, కేసీఆర్ పాలనలో దేశంలో నెంబర్ వన్ గా నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని వివరించారు. ఈ నెల 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ 25 పండుగ సందర్భంగా బహిరంగ సభను నిర్వహిస్తున్నందున ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు పండుగ సాగర్, నాయకులు రమేష్, రాజు, రమేష్ నాయక్, రాము, ప్రభాకర్, క్రిష్ణ, భార్గవ్, సమ్మయ్య, సోమేశ్వర్, అరవింద్, లత, రవళి, మౌనిక, శ్రీలత, రమ, సాయి, సతీష్ రెడ్డి, విశాల్, రవి, వికాస్, వినయ్, కిరణ్, ప్రణయ్, వెంకటయ్య, పాల్గొన్నారు.



# 'కోర్ట్' మరో రికార్డ్ !




నటుడు నాని సమర్పణలో, 'వాల్ పోస్టర్' సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన 'కోర్ట్' చిత్రానికి రామ్ జగదీష్ తొలిసారిగా దర్శకత్వం వహించారు. సుమారు 10 కోట్ల పరిమిత బడ్జెట్‌తో, పెద్ద స్టార్ క్యాస్టింగ్ లేకుండా తెరకెక్కినప్పటికీ, 'కోర్ట్' సినిమా తన బలమైన కథనం, వాస్తవిక చిత్రీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా న్యాయ వ్యవస్థను చూపించిన తీరు, నటీనటుల ప్రతిభ సినిమా విజయానికి కీలకమయ్యాయి.

ప్రారంభం నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోయిన ఈ చిత్రం, తొలి రోజే 8 కోట్లు వసూలు చేసి సత్తా చాటింది. మొదటి వారాంతం ముగిసేసరికి 23 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద పట్టు నిలుపుకుంది. ఇక రెండో వారం ముగిసే సమయానికి, ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వసూళ్లు 50 కోట్ల మార్కును దాటడం విశేషం. తెలుగులో ఒక కోర్ట్ రూమ్ డ్రామా ఈ స్థాయి వసూళ్లు సాధించడం అరుదని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

అలాంటి ఈ సినిమా ఈ నెల 11వ తేదీ నుంచి 'నెట్ ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్ల నుంచి మాత్రమే కాదు, ఓటీటీ వైపు నుంచి కూడా ఈ సినిమాకి అనూహ్యమైన రెస్పాన్స్ లభిస్తోంది. నాన్ ఇంగ్లిష్ చిత్రాల విభాగంలో .. గ్లోబల్ గా 5వ స్థానంలో ఈ సినిమా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాకి ఈ స్థాయి రెస్పాన్స్ వస్తుండటం విశేషమంటూ మేకర్స్ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా నటి అభినయ వివాహం



బహుభాషా నటి అభినయ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆమె తన చిరకాల ప్రియుడు, హైదరాబాద్‌కు చెందిన వేగేశ్న కార్తీక్(సన్నీ వర్మ)తో ఏడడుగులు వేశారు. జూబ్లీహిల్స్‌లోని జెఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అభినయ, కార్తీక్ చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు. ఆ స్నేహం ప్రేమగా మారింది. గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్న వీరు పెద్దల అంగీకారంతో పెళ్లి బంధంలోకి అడుగు పెట్టారు. అభినయ 2008లో రవితేజ హీరోగా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'నేనింతే' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తున్నారు. ఆమె నటించిన 'ముక్తి అమ్మన్' అనే సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.అభినయ గతంలో తమిళ స్టార్ హీరో విశాల్‌తో కలిసి 'మార్క్ ఆంటోనీ' అనే సినిమాలో నటించారు. ఆ క్రమంలో ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, రహస్యంగా నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ పుకార్లపై విశాల్‌తో పాటు అభినయ కూడా స్పందించారు. అప్పుడే తన లాంగ్ టర్మ్ రిలేషన్, ప్రియుడి గురించి మీడియాకు అభినయ వివరించడంతో పాటు కార్తీక్ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి పుకార్లకు చెక్ పెట్టారు. ఈ క్రమంలో మార్చి 9న అభినయ, కార్తీక్ నిశ్చితార్థం జరిగింది. నిన్న వివాహ బంధంతో ఇద్దరూ ఒకటయ్యారు. ఈ నెల 20న రిసెప్షన్ నిర్వహించనున్నారు.



# అందుకే లైమ్ లైట్ లో ఉండలేకపోయా!

%బెంగుళూరు డేస్ మూవీతో ఒక్కసారిగా సౌత్ లో సెన్సేషన్ అయిన నజ్రియా నాజిమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా రాజా రాణి సినిమాతో తెలుగు ఆడియన్స్ కు కూడా మరింత దగ్గరైంది. రాజా రాణి సినిమాతో నజ్రియాకు వచ్చిన ఫేమ్, పాపులారిటీ అంతా ఇంతా కాదు. ఆ సినిమా వల్ల నజ్రియాకు ఎన్నో ఆఫర్లు వచ్చాయి.

సూక్ష్మదర్శిని అనే ఓటీటీ ఫిల్మ్ లో ఆఖరిగా కనిపించిన ఈ మలయాళ నటి గత కొన్ని నెలలుగా అసలు సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. నజ్రియా గతేడాది డిసెంబర్ లో ఆఖరిగా సోషల్ మీడియాలో కనిపించింది. అప్పట్నుంచి ఆమె లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎవరికీ అందుబాటులో లేదు. తాజాగా ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ నజ్రియా సోషల్ మీడియాలో ఓ లెటర్ ను పోస్ట్ చేసింది.తాను లైఫ్ లో కొన్ని స్ట్రగుల్స్ పడుతున్నానని, పర్సనల్ ఛాలెంజెస్ వల్ల లైమ్ లైట్ లో ఉండలేకపోయానని చెప్పిన నజ్రియా తన 30వ బర్త్ డే, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్, సూక్ష్మదర్శిని సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొనలేకపోయినందుకు క్షమాపణలు కోరింది. ఈ టైమ్ లో తనకు ఎంతో మంది కాల్స్ చేసినా రెస్పాండ్ అవలేదని, తన పరిస్థితి బాలేనందునే తాను ఎవరికీ రెస్పాండ్ కాలేకపోయినట్టు నజ్రియా రాసుకొచ్చింది.

దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా నజ్రియా మానసిక పరిస్థితి బాలేదని కొందరంటుంటే, ఆమెకు అబార్షన్ అయిందని, దాని వల్ల నజ్రియా మానసికంగా చాలా కుంగిపోయి బయటకు రావడం లేదని మరికొందరు పోస్ట్ చేస్తున్నారు. అయితే వీటిలో దేని గురించీ నజ్రియా చెప్పలేదు. నజ్రియా లో ప్రొఫైల్ మెయిన్ టెయిన్ చేయడానికి గల పూర్తి కారణాన్ని వెల్లడించింది లేదు. కేవలం ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పడానికి మాత్రమే ఆ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ చూసిన ఆమె ఫ్యాన్స్ నజ్రియా త్వరగా కోలుకుని మళ్లీ నార్మల్ అవాలని కోరుకుంటున్నారు.




# అంతర్జాతీయంగా మరో ఘనత సాధించిన 'బాహుబలి-1'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, దర్శకదిగ్గజం రాజమౌళి కాంబినేషన్లో వచ్చిన 'బాహుబలి' చిత్రాలు భారతీయ సినీ పరిశ్రమ ఘనతను తార స్థాయికి తీసుకెళ్లాయి. ముఖ్యంగా టాలీవుడ్ సత్తాను ఈ సినిమాలు విశ్వవ్యాప్తం చేశాయి. తాజాగా 'బాహుబలి-1' సినిమా అంతర్జాతీయంగా మరో ఘనతను సాధించింది. 'బాహుబలి-1' సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసి ప్రభంజనం సృష్టించింది. తాజాగా నెట్ ఫ్లిక్స్ వేదికగా ఇప్పుడు స్పానిష్ భాషలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. స్పానిష్ భాషలో ఇంగ్లిష్ సబ్ టైటిల్స్ తో ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాను అంతర్జాతీయ మాధ్యమాల్లో మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలని నెట్ ఫ్లిక్స్ భావిస్తోంది.ఈ చిత్రంలో అనుష్క, తమన్నా, రానా, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్, కిచ్చా సుదీప్ తదితరులు ప్రధాన ప్రాత్రలు పోషించారు. ఎం.ఎం కీరవాణి సంగీతం అందించారు. ఆర్కా మీడియా వర్క్ ఈ చిత్రాన్ని నిర్మించింది. 2015 జులై 10 ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రూ. 180 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం... అఖండ విజయాన్ని సాధించి రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసింది.



# పూరి సినిమాలో రాధికా ఆప్టే

విలక్షణ పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సౌత్ లో కూడా ఆమె కొన్ని సినిమాలు చేసింది. ఆ తర్వాత అదే సౌత్ నటుడిపై ఆమె కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు కూడా చేసింది. అలా సౌత్ సినిమాలకు ఆమె దూరమైంది. తమిళ్‌లో ఆమె ధోని, కబాలి లాంటి సినిమాల్లో నటించింది. ఇక తెలుగులో లయన్, లెజెండ్ సినిమాల్లో కనిపించింది. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమైంది. ఈమధ్య బిడ్డకు జన్మనిచ్చిన రాధికా ఆప్టే, మళ్లీ సినిమాల్లోకి రావాలనుకుంటోంది. తన సినిమాలో ఓ పాత్ర కోసం రాధిక ఆప్టేను సంప్రదించాడట దర్శకుడు పూరి జగన్నాథ్. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా రాబోతోంది. ఇప్పటికే సీనియర్ నటి టబును ఓ కీలక పాత్ర కోసం తీసుకున్నారు. ఇప్పుడు సేతుపతికి జోడీగా రాధికా ఆప్టేని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమా జూన్ లో సెట్స్ పైకి వస్తుంది. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోంది. పూరి, విజయ్ సేతుపతి, రాధికా ఆప్టే కాంబినేషన్ అంటే చూడ్డానికి ఆసక్తికరంగా ఉంటుంది.




# థియేటర్స్‌లో ఎంజాయ్ చేసే చిత్రం'చౌర్య పాఠం'

బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-, కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ టాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. చౌర్య పాఠం సినిమా ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. బుధవారం మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ "అంతా కొత్తవారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే.అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి. మౌత్ పబ్లిసిటీ పై నమ్మకంతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. చౌర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి ట్రిక్కులు కాదు.ఒక అవసరం కోసం ఒక దొంగతనం చేయాల్సి వస్తుంది. అది చేస్తున్న సమయంలో ఒక పాఠం నేర్చుకుంటాడు. ఒక టన్నల్ తవ్వి దాని గుండా వెళ్లే క్రమంలో జరిగే కథ ఇది"అని అన్నారు. హీరో ఇంద్రా రామ్ మాట్లాడుతూ "ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కంటెంట్ చాలా బాగుంది"అని తెలిపారు. డైరెక్టర్ నిఖిల్ మాట్లాడుతూ "ఈ సినిమా కోసం ఇంద్ర చాలా కష్టపడ్డాడు. థియేటర్స్‌లో సినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ, రోల్ రీడా, క్రిష్ పాల్గొన్నారు.

# 'సారంగపాణి జాతకం'ట్రైలర్ టాక్ : ఇదేమి హస్త ప్రయోగం కాదు..

ఈ వేసవి కాలంలో కుటుంబం మొత్తం కలిసి చూడదగ్గ సరికొత్త కామెడీ ఎంటర్టైనర్‌ను వెతుకుతున్న ప్రేక్షకులకోసం 'సారంగపాణి జాతకం' అనే కామెడీ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రియదర్శి హీరోగా, మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్ రీసెంట్ గా విడుదలయ్యింది. ఇక ఈ సినిమా పలు ఫన్నీ సీన్స్ తో ఫుల్ లెంగ్త్ ఫన్నీ ఎంటర్టైనర్ అని ఒక క్లారిటీ ఇచ్చేసింది. ట్రైలర్ లో ముఖ్యంగా ప్రియదర్శి, వెన్నెల కిశోర్ మధ్య జరిగే సంభాషణలు కథకు బలంగా నిలుస్తున్నాయి. జాతకం, చేతిరేఖల విశ్లేషణ నుండి హత్యలపై కామెడీ సీన్స్ వరకు ఈ రెండు పాత్రధారులు తమ స్టైల్‌లో వినోదాన్ని అందిస్తున్నారు. రోపా కొడువయూర్ హీరోయిన్‌గా ఆకర్షణీయమైన పాత్రలో కనిపించారు. కామెడీ టైమింగ్‌లో ఎప్పుడూ మెప్పించే వైవా హర్ష కూడా తన కామెడీ పంచ్‌లతో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు.




రెండోసారి బ్లాక్‌బస్టర్ ప్రియదర్శి పాత్ర ఓ చేతిరేఖలు నమ్మే వ్యక్తిగా కనిపించనుంది. అతడి నమ్మకాలు, ఆస్ట్రాలజీపై విశ్వాసాలు కథను భిన్న కోణంలో తీసుకెళ్తాయి. కామెడీ నేపథ్యంలో మర్డర్ మిస్టరీని కూడా మిక్స్ చేసి రూపొందించిన రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా ఉన్నట్లు తెలుస్తోంది. హీరో జాతకం నుంచి జీవితాన్నే మార్చుకోవాలని చూసే కోసం రకరకాల పరిస్థితులకు దారి తీస్తున్నట్లు అర్థమవుతుంది. ట్రైలర్ చివర్లో హర్ష చెప్పే డైలాగ్ "ఇలాంటి వాళ్లను పెంచి పెద్దచేశావా?" అన్న తీరు ప్రేక్షకులను నవ్వించకుండా ఉండదు. అలాగే అన్ని నువ్వే చేసుకోవడానికి ఇదేమి హస్త ప్రయోగం కాదు.. హత్య ప్రయత్నం అంటూ వెన్నల కిషోర్ చెప్పిన విధానం కూడా మరింత హైలెట్ అయ్యింది. ఈ డైలాగ్‌తో ట్రైలర్ ముగియడం సినిమాపై క్యూరియాసిటీ పెంచేలా ఉంది. ఇది ఓ క్లాస్, మాస్ అందరికీ నచ్చే కామెడీ అని చెప్పవచ్చు.